RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -136 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 4 మార్చి 2025

## ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# అధికార కూటమికి షాక్

### పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం



విజయవాడ,మార్చి03:ఆంధ్ర ప్రగతి: తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. దాదాపు 11గంటల పాటు నిరంతరాయంగా కొనసాగిన ఓట్ల లెక్కింపులో కూటమి బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో ఎనిమిది మందిని ఎలిమినేట్ చేసిన అధికారులు.. విజేతను అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఎనిమిది మందిని ఎలిమినేట్ చేశారు. మూడో స్థానంలో నిలిచిన పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియలో భాగంగా గాదె శ్రీనివాసులు నాయుడు మ్యాజిక్ ఫిగర్‌ను సాధించి విజయం సాధించినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. మిగతాది 2లో...

# గ్రీన్ హైడ్రోజన్ తో తొలి అడుగు



అమరావతి,మార్చి03:ఆంధ్ర ప్రగతి: తిరుపతిలోని రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్... పారిశ్రామిక అవసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సాంకేతికత కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని, భారతదేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందని వివరించారు. తిరుపతిలో ప్రవేశపెట్టిన స్కేలబుల్ మోడల్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ, మిగతాది 2లో...

### తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- తిరుపతిలో హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు చేసిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్
- రూ.1000 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉపాధి
- ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యం
- వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు





# మండలిలో రుషికొండ రచ్చ

అమరావతి,మార్చి03:ఆంధ్ర ప్రగతి: శాసనమండలిలోనే బడ్జెట్ సమావేశాలు రాజకీయ రచ్చను రేపుతున్నాయి. మండలిలో వైసీపీ తరపున లీడర్ ఆఫ్ అపోజిషన్ గా సీనియర్ నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఉన్నారు. ఆయన అధికార టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని తనదైన అనుభవంతో ఇరుకున పెడుతున్నారు. ఇదిలా ఉంటే సోమవారం జరిగిన మండలి సమావేశంలో మిగతాది 3 లో...



## కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

### జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం

### తమిళనాడు సీఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు



చెన్నై,మార్చి03:ఆంధ్ర ప్రగతి:లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మిగతాది 2లో...

# ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల

- ఈ నెల 10 వరకు నామినేషన్
- ఈ నెల 20న పోలింగ్
- అదేరోజు సాయంత్రం కౌంటింగ్




అమరావతి,మార్చి03:ఆంధ్ర ప్రగతి: ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలుకు అవకాశం ఉంటుంది. 11వ తేదీన నామినేషన్ల పరిశీలన, 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహిస్తారు. యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబుల ఎమ్మెల్సీ పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది. మిగతాది 2లో...




## మూడు రాజధానులు ఆనాటి మా విధానం

### మండలిలో విపక్ష నేత బొత్స వెల్లడి

అమరావతి,మార్చి03:ఆంధ్ర ప్రగతి:మూడు రాజధానులే ఆనాటి తమ ప్రభుత్వ విధానమని.. వీటిపైనే ఎన్నికలకెళ్తామంటూ గత ఎన్నికల ముందు వైకాపా ప్రకటించింది. ఇప్పుడు ఆ విషయంలో పునరాలోచనలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం కావడం, ప్రతిపాదిత మూడు రాజధానుల ప్రాంతాల్లోనూ ప్రజలు ఆ పార్టీని తిరస్కరించడంతో తన విధానాలపై వెనక్కి తగ్గింది. మిగతాది 2లో...

### గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

## గిర్ వన్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ



2,7లో

## త్వరలో జనసేనలోకి పిఠాపురం మాజీఎమ్మెల్యే...

- పవన్ కల్యాణ్ గ్రీన్ సిగ్నల్
- మంగళగిరి వచ్చిన పెండెం దొరబాబు, ఆయన కుటుంబ సభ్యులు
- జనసేన ప్రధాన కార్యాలయంలో పవన్ తో భేటీ
- మార్చి 14న జనసేన ఆవిర్భావ సభలో పార్టీ కండువా కప్పుకునే అవకాశం



2లో

## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది

### : కేంద్రమంత్రితో భేటీ అనంతరం రేవంత్ రెడ్డి

- కేంద్రమంత్రితో పలు అంశాలను చర్చించామన్న ముఖ్యమంత్రి
- ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పిన రేవంత్ రెడ్డి
- బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వలేదన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి



2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది

## : కేంద్రమంత్రితో భేటీ అనంతరం రేవంత్ రెడ్డి

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కేంద్రమంత్రితో పలు అంశాలపై చర్చించినట్లు చెప్పారు. కృష్ణా బేసిన్ నుండి ఏపీ ఎక్కువ నీటిని తీసుకుంటోందని ఆరోపించారు. ఏపీ ఎక్కువ నీటిని తీసుకోకుండా అడ్డుకోవాలని కోరినట్లు చెప్పారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై కూడా అభ్యంతరం తెలిపామని వెల్లడించారు. ఈ విషయంలో జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణకు సంబంధించి గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని కోరారు.కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్తులో గోదావరి జలాల విషయంలోనూ వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అప్పుడు కానీ అన్ని సమస్యలకు పరిష్కారం లభించదని అన్నారు.

**బనకచర్లపై ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వలేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి**

బనకచర్లపై ఏపీ ప్రభుత్వం ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపు పైనా చర్చించినట్లు చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగినట్లు చెప్పారు. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు అడిగామని మంత్రి తెలిపారు. టెలిమెట్రీలకు అవసరమైతే ఏపీ వాటాను కూడా భరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# మూడు రాజధానులు ఆనాటి మా విధానం

(మొదటి పేజీ తరువాయి)

మూడు రాజధానులే తమ పార్టీ విధానమని ఇప్పటివరకు గట్టిగా చెప్పిన ఆ పార్టీ నేతలు... ఇప్పుడు వెనక్కి తగ్గారు. రాజధానిపై తమ విధానాన్ని పునరాలోచించుకుంటామని శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రకటించారు. అప్పట్లో ఉన్న పరిస్థితులను బట్టి తాము మూడు రాజధానుల వైపు వెళ్లామని బొత్స అన్నారు. రాజధానిపై ఇప్పుడు తమ విధానం ఏమిటనేది చర్చించి చెబుతామని స్పష్టం చేశారు. ఈ అంశంపై పార్టీలో సమగ్రంగా చర్చించి తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామన్నారు. అమరావతి శ్మశానంలా ఉందంటూ గతంలో తాను వ్యాఖ్యానించడం నిజమేనని అంగీకరించిన బొత్స.. ఆరేళ్ల క్రితం అప్పటి సందర్భాన్ని బట్టి అలా మాట్లాడానంటూ చెప్పుకొచ్చారు. శాసన మండలిలో ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు విపక్ష నేత బొత్స సత్యనారాయణల మధ్య వాడీవేడి సంవాదం సాగింది.'మంత్రి అచ్చెన్నాయుడు నేను ఒకే ప్రాంతం నుంచి వచ్చాం. సుదీర్ఘ రాజకీయాలు చేసిన అనుభవం నాకు ఉందని అచ్చెన్నాయుడికి తెలుసు. మేం గాలికి వచ్చామని మంత్రి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరం. ఆయన తన వ్యాఖ్యలు విత్ డ్రా చేసుకోవాలని అన్నారు. 2014 - 19 ఇళ్లు కట్టిన వారికి మా ప్రభుత్వ హయాంలో బిల్లులు ఇవ్వలేదనడం అవాస్తవం. అర్హులైన లబ్దిదారులకు అందరికీ బిల్లులు ఇచ్చాం. అర్హత లేకుండా కట్టుకుని బిల్లులు కావాలన్న వారికి మాత్రమే ఇవ్వలేదు. కేవలం రాజకీయ ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వం రాజకీయ కక్షతో ఇవ్వలేదని చెప్పటం సరికాదు. గత ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికీ అన్నీ పథకాలు ఇచ్చింది. మా పార్టీ వాళ్ళకే పనులు, పథకాలు ఇవ్వాలని మా అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎప్పుడూ చెప్పలేదని బొత్స అన్నారు.

# కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేంద్రప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్ట్రానికి 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు ఛాంబర్‌కు పవన్ కళ్యాణ్

## బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి పనులపై చర్చ

## ఐదు ఎమ్మెల్సీ పదవులపైనా ఇరు నేతల చర్చ

అమరావతి,మార్చి03:ఆంధ్ర ప్రగతి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నాయని పవన్ అభిప్రాయ పడినట్లు తెలుస్తోంది. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ఛాంబర్‌కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లారు. ఆయన ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నట్లు పవన్ అభిప్రాయపడ్డారు. మే నెల నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు సంబంధించిన అంశాలు ఈ భేటీలో చర్చకు వచ్చాయి. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక అంశంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. దాదాపు గంటపాటు వీరి భేటీ కొనసాగింది. మే నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత పథకాలపై భేటీలో చర్చించారు. అలాగే, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికపైన ఇద్దరి నేతల మధ్య చర్చ వచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా సమావేశంలో చర్చించారని సమాచారం. అసెంబ్లీలోని చంద్రబాబు చాంబర్‌లో దాదాపు గంటపాటు ఇరువురి నేతల భేటీ జరిగింది. కాగా, రాష్ట్రంలో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలు చేసుకునే అవకాశం ఉంది. 11న నామినేషన్ల పరిశీలనకు, 13న నామినేషన్ల ఉపసంహరణకు అధికారులు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుండగా అదే రోజు సాయంత్రం కౌంటింగ్ జరుగుతుంది. జంగాకృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈనెల 29తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు సాధారణ పరిపాలనా శాఖ సీఈవో వివేక్ యాదవ్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

# గ్రీన్ హైడ్రోజన్ తో తొలి అడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఇంకా దేశవ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించవచ్చని చెప్పారు.

ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండీ, చైర్మన్ రాహుల్ ముంజల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సీఈవో శ్రీవాత్సన్ అయ్యర్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్వల్ ముంజల్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సీఈవో కౌసిక్ మన్నా, ఓహ్మియం సీఈవో ఆర్నే బాలంటైన్ పాల్గొన్నారు.

లక్ష్యానికి తొలి అడుగు ఇది

స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో పేర్కొన్నట్టుగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలి అడుగు అవుతుందన్నారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (%×జజు%) పాలసీ 2024 కింద 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో రూ.10 ట్రిలియన్ పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందన్నారు. శిలాజ ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ఆధారపడటం తగ్గించడానికి, 2070 నాటికి భారతదేశం యొక్క నెట్-జీరో లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు.

"గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్రయాత్ర మొదలు కావాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో వాణిజ్యానికి ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

ఎన్నో వనరులు...వినియోగించుకోండి

విస్తారమైన తీరప్రాంతం, లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్... దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు.

రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణంలోకి ఏడాదికి 190 నుంచి 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తమ్మీద 8 శాతం నుంచి 10 శాతం ఉద్గారాల తగ్గింపు సాధ్యమవుతుంది.

# ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమికి షాక్

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముందంజలో కొనసాగుతున్నారు. రెండో రౌండ్ ముగిసే సరికి ఆయన 20,746 ఓట్ల మెజార్టీ సాధించారు. మొదటి రౌండ్‌లో కూటమి అభ్యర్థి ఆలపాటికి 17,246 ఓట్లు, రెండో రౌండ్‌లో 17,506 ఓట్లు చొప్పున రాగా.. తన సమీప ప్రత్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు తొలి రౌండ్‌లో 7,156, రెండో రౌండ్‌లో 6,710 ఓట్లు చొప్పున సాధించారు. రెండు రౌండ్లు ముగిసేసరికి ఆలపాటి రాజాకు 20,746 ఓట్ల మెజార్టీ ఉంది. మొత్తంగా తొమ్మిది రౌండ్‌లలో ఓట్ల లెక్కింపు చేపట్టగా.. ఒక్కో రౌండ్‌లో 28వేల చొప్పున ఓట్లు లెక్కిస్తారు. ఇకపోతే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఏడుగురి ఎలిమినేషన్ పూర్తయింది. పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం.. పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడు కు 7,272 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి రఘువర్మకు దాదాపు 6,900, విజయగౌరికి 5,900 ఓట్లు వచ్చాయి.

ఉత్తరాంధ్రలో మొత్తంగా 20,783 ఓట్లకు గాను 19,813 ఓట్లు మాత్రమే చెల్లినవిగా అధికారులు గుర్తించారు. 2.3శాతం ఓట్లు చెల్లనివిగా మిగిలాయి. ఈ స్థానానికి మ్యాజిక్ నంబర్ 10,068 ఓట్లుగా నిర్ణయించారు. పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు, కూటమి అభ్యర్థి రఘువర్మలలో ఎవరైతే మ్యాజిక్ ఫిగర్ సాధిస్తారో వారిని విజేతగా ప్రకటిస్తారు. రెండో ప్రాధాన్యత ఓట్లు కూడా సరిపోకపోతే.. మూడో ప్రాధాన్యతకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 11గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. మొత్తంగా 243 పోస్టల్ బ్యాలెట్లకు గాను 201 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లగా.. 42 చెల్లనివిగా గుర్తించారు. ఆ తర్వాత జనరల్ బ్యాలెట్ ఓట్లలో చెల్లుబాటైనవి, కానివిగా విడదీస్తున్నారు.

ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా 2,18,902 ఓట్లు పోల్ అవ్వగా.. సాయంత్రం 5గంటల వరకు 1.05లక్షల ఓట్లను చెల్లుబాటైన, చెల్లుబాటుకాని ఓట్లుగా విభజించారు. ఇంకా మిగతావి వేరు చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక అసలైన లెక్కింపు ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో దాదాపు 700మంది కౌంటింగ్ సిబ్బంది మూడు షిఫ్టుల్లో పాల్గొంటున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు.

# గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన - గిర్ వణ్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ

గాంధీనగర్‌మార్చి03:ఆంధ్ర ప్రగతి: ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వణ్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ



ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఔఃచిబ) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గొనున్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభాషించనున్నట్లు సమాచారం.

ఆసియాటిక్ సింహాలను సంరక్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరుచేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం.. ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.

# త్వరలో జనసేనలోకి పిఠాపురం మాజీఎమ్మెల్యే...

## పవన్ కల్యాణ్ గ్రీన్ సిగ్నల్



అమరావతి,మార్చి03:ఆంధ్ర ప్రగతి:

పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు తన కుటుంబ సభ్యులతో సహా జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిశారు. పెండెం దొరబాబు, ఆయన కుటుంబ సభ్యులు ఇవాళ మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. జనసేన పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నానని పెండెం దొరబాబు చెప్పగా, పవన్ కల్యాణ్ అందుకు ఆమోదం తెలిపారు. ఈ నెల 14న పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభలో దొరబాబు జనసేన కండువా కప్పుకుంటారని తెలుస్తోంది. పెండెం దొరబాబు 1999లో బీజేపీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 1999 ఎన్నికల్లో ఓటమిపాలైన ఆయన... 2004 ఎన్నికల్లో గెలుపొందారు. 2009లో బీజేపీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చారు.

రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వైసీపీలోకి వచ్చారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే 2024 ఎన్నికల్లో దొరబాబుకు వైసీపీ టికెట్ ఇవ్వలేదు. ఆయన స్థానంలో వంగా గీతకు టికెట్ ఇవ్వగా... ఆమె పవన్ కల్యాణ్ చేతిలో ఓడిపోయారు.

# ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి తరపున డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు, పవన్ కోసం పిఠాపురం ఎమ్మెల్యే సీటును త్యాగం చేసిన టీడీపీ నేత వర్మకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. మిగిలిన మూడు సీట్లను వివిధ సామాజికవర్గాలకు ఇచ్చే అవకాశం ఉంది. సంఖ్యాబలం లేని వైసీపీకి ఒక్క ఎమ్మెల్సీ స్థానం కూడా దక్కే అవకాశం లేదు.

ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అసెంబ్లీ డిప్యూటీ సెక్రటరీ వనితా రాణిని ఈసీ నియమించింది. మరో ఇద్దరు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కూడా నియమించింది. ఈరోజు నుంచే నామినేషన్లను స్వీకరిస్తారు.

# పోసాని కృష్ణమురళికి 10 రోజుల రిమాండ్

## నరసరావుపేట కోర్టు ఆదేశాలు



నరసరావుపేట,మార్చి03:ఆంధ్ర ప్రగతి: సినీ నటుడు పోసాని కృష్ణమురళికి నరసరావుపేట కోర్టు 10 రోజుల రిమాండ్ విధించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనపై తెదేపా నేత కిరణ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో పోసానిని అదుపులోకి తీసుకున్న పల్నాడు పోలీసులు సోమవారం సాయంత్రం నరసరావుపేట కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతడికి మార్చి 13 వరకు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు తరలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పోసానిపై 17 కేసులు నమోదయ్యాయి. ఇటీవల అరెస్టయి ప్రస్తుతం రాజంపేట జైలులో ఉన్న పోసానిని అక్కడి ఉన్నతాధికారుల అనుమతితో పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. క్రైమ్ నెంబర్ 142/2024 కింద పోసానిపై నరసరావుపేట టూ టౌన్ పీఎస్‌లో 153, 504, 67 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నరసరావుపేట పోలీసులకు అప్పగించే ముందు పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే, పోసానిపై మరో కేసు నమోదైంది. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పుత్తూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

# రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలాంటి బడ్జెట్

## -ఏపీ బడ్జెట్ లో అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా కేటాయింపులు జరిగాయి.-ప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన బడ్జెట్.

## -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 03:
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ లో సంక్షేమానికి, అభివృద్ధికి, హామీల అమలుకు సమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేయడం జరిగింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. వైసీపీ చేసిన విధ్వంసాల నుంచి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్లను, సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి రాష్ట్రాన్ని పునర్నిర్మించేలా బడ్జెట్ ను రూపొందించిన ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. పేద, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టడం జరిగిందని . బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, రైతుల, మహిళల కొనుగోలు శక్తి పెరిగేలా, ప్రాంతీయ అసమానతలు నేఅధిగమించేలా అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా బడ్జెట్ రూపొందించారన్నారు . గత ప్రభుత్వపు దుర్మార్గపు పన్నులు తొలగిస్తూ ప్రజలపై ఎటువంటి కొత్త పన్నుల భారం మోపకుండా రాష్ట్రానికి రెవెన్యూ సమకూరేలా బడ్జెట్ ను రూపొందించారని. మూలధన వ్యయానికి ఖర్చు పెట్టకపోతే రాష్ట్ర ఆర్థిక వృద్ధి ఉండదనే ప్రాథమిక సూత్రాన్ని పాటించి బడ్జెట్ లో మూలధన వ్యయానికి అధిక నిధులు కేటాయించడం జరిగిందని 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం మూలధన వ్యయం కోసం 59% ఖర్చు చేస్తే, 2019- 24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 22% ఖర్చు చేసిందని. జగన్ పాలనలో మూలధన వ్యయం 60% తగ్గిందని. ఎన్టీఆర్ భరోసా కోసం రూ.27,518 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9407 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.6300 కోట్లు, పోలవరానికి రూ.6705 కోట్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల స్కాలర్ షిప్ ల కోసం రూ.3377 కోట్లు, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ కోసం రూ.400 కోట్లు, రహదారుల నిర్మాణం కోసం రూ.4220 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.13600 కోట్లు . జూన్ 12, 2024 నాటికి ఉన్న రూ.22,500 కోట్ల పాత బకాయిలను, గత ప్రభుత్వం నిలిపేసిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలను కూటమి ప్రభుత్వం పున: ప్రారంభించిందని . ఎన్టీఆర్ భరోసా, దీపం-2.0 పథకాలకు రూ.31,613 కోట్లు విడుదల చేసి ప్రజలకు అండగా నిలబడిందన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి అద్దం పడుతుందని. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు రూ.4,000, దివ్యాంగులకు రూ.15 వేలు, అన్న క్యాంటీన్లు 204 ఏర్పాటు, అర్చకులు, ఇమామ్ లు, మౌజన్ లకు గౌరవ వేతనం పెంపు,




16,437 పోస్టులతో డీయస్సీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు పెట్టుబడి సాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్నదాత సుఖీభవ పథకానికి బడ్జెట్ లో రూ.6,300 కోట్లు కేటాయించడం ద్వారా రైతులకు వెన్నుదన్నుగా నిలబడుతుందని. సాగుకు అవసరమైన పెట్టుబడి వెతుక్కోవాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే సహకారం అందిస్తుందన్నారు.కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలో రైతే సంక్షేమమే ప్రధానం అన్న విషయం ఈ బడ్జెట్ కేటాయింపుల ద్వారా మరోసారి స్పష్టమైందని. వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందని. పంటలకు మద్దతు ధర కల్పించేలా, రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచేలా కేటాయింపులు జరపడం చారిత్రాత్మకం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మైక్రో ఇరిగేషన్ కోసం 2024 జులైలోనే రూ.176 కోట్లు విడుదల చేసి అదనంగా 80 వేల హెక్టార్లను సాగులోకి తెచ్చేందుకు ప్రణాళికలు రూపొందించింది అన్నారు - ధాన్యం పెండింగ్ బకాయిలను రూ.1674 కోట్లు చెల్లించడంతోపాటు ఈ 8 నెలల్లో 32.7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటలు రూ.7,564 కోట్లు చెల్లించడం జరిగింది.

గత ప్రభుత్వ అసమర్థత వల్ల నిర్వీర్యమైన వైద్య రంగాన్ని గాడిలో పెట్టేలా బడ్జెట్ లో పెద్ద ఎత్తున రూ.19,265 కోట్లు నిధులు కేటాయించారు. మహిళ సంక్షేమమే కుటుంబ, సమాజ సంక్షేమమని మహిళా, శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఈ బడ్జెట్ లో రికార్డు స్థాయిలో రూ.4,332 కేటాయించడం జరిగిందని. అలాగే విద్య, సాగునీటి రంగం, ఐటీ, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి ఇతర రంగాలకు బడ్జెట్ లో భారీ కేటాయింపులు చేశారు.

బడ్జెట్ లో 10.8% మేర నిధులు విద్యా రంగానికి కేటాయించడం జరిగింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 2.43 లక్షల మంది విద్యకు దూరమవడం జరిగింది. పాఠశాల విద్యకు రూ.31,806 కోట్లు కేటాయించి విద్యా రంగాన్ని బలోపేతం చేసింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు 'తల్లికి వందనం' కింద రూ.15 వేలు 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రభుత్వం ఇస్తుంది. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర పథకం కింద 35.69 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం కింద పౌష్టికాహారం అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 100 టాప్ విశ్వవిద్యాలయాల్లో మన విశ్వవిద్యాలయాలు నిలపడమే లక్ష్యంగా విద్యాశాఖ పనిచేస్తోంది. సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉప ప్రణాళికలకు కేటాయింపులు పెంచడం జరిగిందన్నారు.

గత బడ్జెట్ తో పోలిస్తే కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది.

బీసీ సంక్షేమానికి రూ. 47,456 కోట్లు , ఎస్సీ సంక్షేమానికి రూ.20,281 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.8,159 కోట్లు , మైనారిటీ సంక్షేమానికి రూ.5,434 కోట్లు, %జుబొ% సంక్షేమం కోసం రూ.10,619 కోట్లు కేటాయించి బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి బాటలు వేశామన్నారు . గత ప్రభుత్వం సంక్షేమం పేరుతో నిధులు కేటాయించి వివిధ పథకాలకు మళ్లించడం జరిగింది. నిధుల దారి మళ్లింపుకు అవకాశం లేకుండా బడ్జెట్ ను రూపొందించడం జరిగిందన్నారు.

# ట్రాఫిక్ జరిమానాలు సామాన్య ప్రజలు చెల్లిస్తారా..? మానవత్వంతో ఆలోచించండి.!

## -ట్రాఫిక్ జరిమానాలు సామాన్యుడు కట్టగలడా.? -ఆర్థికంగా ఉన్నవాడే కట్టలేడు.!
## -లేని వాడు ఎలా కడతాడు.? -కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి మూలింటి మారెప్ప.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 03:
హైకోర్టు చెప్పిందని అని ఇష్టారీతిన జరిమానాలు అంటే ఫైన్లు విధిస్తే కూలీ నాలి చేసుకునే అభ్యర్థులు,కడుపు కోసం తిప్పలు పడే అనారోగ్యం బారిన పడిన తల్లి దండ్రిని బండి మీద డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా తీసుకెళ్తే మీరు ఫైన్లు విధిస్తే వాళ్లు కిడ్నీలు అమ్ముకోవాల్నా?, లేక శరీరంలోని ఇతర అవయవాలను అమ్ముకొని మీకు ఫైన్ కట్టాల్నా? మీకు జరిమానా చెల్లించాల్నా ? ఇదెక్కడి చట్టం? ఇది ఎక్కడి న్యాయం ?మానవత్వంతో ఆలోచించండి!.మరి హైకోర్టు చెప్పేవరకూ ఏం చేసినట్టు.?ట్రాఫిక్ అధికారులు మార్చి 1 నుంచి ట్రాఫిక్ జరిమానాలు ప్రకటించారు. బాగానే ఉంది! కడుపు కాలే ఆకలి కేకలతో అలమటించే పేదవారు ఎలా చెల్లిస్తారు?అసలు సామాన్య, మధ్యతరగతి ప్రజలు వీటిని చెల్లించగలరా.? అధికారులు ఒక్కసారి ప్రజల స్థానంలో ఉండి ఆలోచించండి.నిజమే మీ ప్రకారం ట్రాఫిక్ నిబంధనలు ఉండాలి. మంచిదే కానీ ఈ దేశంలో 140 కోట్ల జనాభా లో 85% పేద వారే ఎక్కువ అన్ని రంగాలలో చెమట చుక్కలు కార్చి జీవిస్తున్నారు ఒక్కసారి మానవత్వంతో ఆలోచించండి.
అప్పుడే క్రమశిక్షణ ఉంటుంది అనేది మీ భావన
కానీ సామాన్య,మధ్యతరగతి ప్రజలు మీరు విధించే జరిమానా కట్ట గలిగే స్థోమత లో ఉన్నారా? లేదా?
ప్రభుత్వం చెప్పినట్టు ప్రజల సగటు ఆదాయం 2 లక్షలు అనుకొనే భ్రమలో ఇంతంత జరిమానాలు విధిస్తున్నారా?ఈ రోజు ప్రతి ఒక్కరికి ద్విచక్రవాహనం అవసరం..
కానీ అదే సమయంలో పేర్కొన్న వాటిల్లో ఎదో ఒకటి ప్రతి ఒక్కరి దగ్గర ఉండదు.అలాంటప్పుడు ప్రతి ఒక్కరు జరిమానా ఎదో రూపంలో కట్టాల్సిందేనా?.
హైకోర్టు హెల్మెట్ అలవాటు చేయమని చెప్పింది. ఈ దేశంలో హెల్మెట్ కొనే స్తోమత ఎంతమందికి ఉందో ఒకసారి చెప్పండి.ఇంత భారీగా జరిమానాలు వేయమని ఎక్కడా చెప్పలేదు.అలా అని మనం సింగపూర్ లో కూడా లేము.నిబంధనలు పెట్టి జరిమానా విధించడానికి...సింగపూర్ లాంటి చోట్ల ప్రజల ఆర్థిక స్థితి గతులు బాగుంటుంది.ఆ దేశం నిర్మాణం నుంచి అన్ని విషయాల్లో క్రమశిక్షణతో మొదలైంది. అలా కొనసాగమంటే రాయలసీమలో వజ్రాల అమ్మిన చోట రాళ్లు కూడా కరువైపోయాయి.ఇది ఎంతమందికి తెలుసు!
మన దేశం ,మన రాష్ట్రాలు అలా కాదు.వెనుకబాటుతో ప్రారంభం అయ్యాయి.నేటికీ ప్రజల జీవితాలు గొప్పగా లేవు!వారి ఆర్థిక పరిస్థితులూ మెరుగైన విధంగా, నాణ్యమైన జీవితం చెప్పుకోదగ్గ విధంగా లేదు
క్రింది స్థాయి ప్రభుత్వ ఉద్యోగి కూడా సవాలక్ష కారణాలు ఉన్నాయి. సవాలక్ష సమస్యలు ఉన్నాయి. పేదవారి, కింది సాయి ఉద్యోగస్తులు మినహా మరెవరి ఆర్థిక పరిస్థితి బాగుందో చెప్పండి.ఇంత జరిమానాలు చెల్లించే స్థితిలోనే సంపాదన లేనప్పుడు రోడ్డు మీదకు టూవీలర్స్ మీద తిరగడం చాలా కష్టం. ఈ కట్టడి వల్ల మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం పొంచి ఉంది. సామాజిక వేతలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు, ఆలోచన చేయండి.
ప్రకటించిన జరిమానాలు కట్టడం కన్నా టూవీలర్స్ అమ్ముకొని కాళ్ళకు పని చెప్పడమో లేదా బస్సుకు వెళ్లడమో బెటర్ అనిపిస్తుందని ఆలోచనలో పడతారు. పెట్రోల్ బంకులు మూసుకోవాల్సి వస్తది. దేశ సంపద తగ్గిపోతుంది.సరే ఇక్కడే ఒక్క విషయం ఆలోచిద్దాం కొందరు యువకులు బైక్స్ మీద చేసే వెకిలి చేష్టలు అరికట్టారా?.పోలీసులు లంచాలు తీసుకోవడం లేదా? అసలు పోలీసులకే లైసెన్సులు ఉండావా? మీ వాహనాల సైరన్ వల్ల ఎంతమంది హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోలేదు? ఇవన్నీ మీకు తెలుస్తావా?చెప్పండి.స్పీడ్ డ్రైవింగ్ నియత్రించారా.?ఇష్టారీతిన నెంబర్ ప్లేట్ వాడటం అరికట్టారా?,వెరైటీ హారన్స్ అపగలిగారా?.
యువకులకు బైక్ లు కొనిచ్చి రోడ్ల మీదకు పంపినవారి పట్ల చర్యలు తీసుకున్నారా?.బెజవాడలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సక్రమంగా జరుగుతుందా?.
బందరు రోడ్డులో షోరూమ్ ల ముందు పార్కింగ్ లను షాపు యజమానులకు ఇచ్చేశారు కదా!. బడా బాబులకు బంక్ దగ్గర ఒక మాల్ కు సర్వీస్ రోడ్డు రాసిచ్చేశారు? దీనిని ఏమంటారు?
ఫుడ్ కోర్ట్ రోడ్డు ప్రయాణానికి అనుకూలమా? .
గగ్గురు రాళ్లతో రోడ్డు వేసి దానిపై వాహనాలు వెళ్ళాలా.వి.ఐ.పి. లు వచ్చేటప్పుడు ట్రాఫిక్ ఎంతసేపు అపుతున్నారో ఆలోచించారా?. దీనిని ఏమంటారు వెట్టిచాకిరి అన్నారా?
ఇక బీసెంట్ రోడ్డు, బందర్ రోడ్ నుంచి ఏలూరు వరకు..బీసెంట్ రోడ్ లో నడవగలమా..?
బీసెంట్ రోడ్ ని ఇక్కడ వీరికి ఎవరు రాసిచ్చారు..?
అలంకార్ సెంటర్ నుంచి ప్రెస్ క్లబ్ ఆ రోడ్లో చల్లపల్లి బంగ్లా చివరి వరకు...రోడ్ కు ఇరువైపులా ప్రైవేటు బస్సులు వారిని ప్రశ్నిస్తే చాలు! వారికి మేలు జరుగుతుంది.పరిగెత్తిచ్చే పరిస్థితి ఈ బస్సులకు ఇక్కడ అధికారం ఎవరికి కట్టబెట్టారు.?బస్టాండ్ సమీపంలో ప్రైవేట్ బస్సులు ఇష్టం వచ్చిన రీతిలో నిలిపివేస్తూ..
ట్రాఫిక్ సమస్య సృష్టిస్తుంటే వీరిని ఎందుకు నిరోధించలేకపోతున్నారు.? దీనికి సమాధానం ఎవరైనా చెప్పగలరా?వీరికి నిబంధనలు వర్తించవా.?
ఇక ఎటువంటి అనుమతులు లేకుండా గృహాల సముదాయం మధ్యలోనే వ్యాపార కేంద్రాలు నిర్వహిస్తూ తమకు ఇష్టం వచ్చినట్లు లారీలు వస్తుంటే వాటిని ఎందుకు నిర్వహించలేకపోతున్నారు.?బైక్ లపై వైయస్సార్సీపి, తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ,,పోలీస్,ప్రెస్, స్థానిక ఎమ్మెల్యే తాలూకా బోర్డులు తీపించారా.?.ఒకే కార్లకు బ్లాక్ ఫిలిమ్ రూల్ వచ్చి ఎంతకాలం అయ్యింది! చెప్పగలరా? వాటిని తొలగించారా.!రోడ్ల ప్రక్కన ఇడ్లీ బళ్ళు, ఫ్రూట్ బళ్ళు లేకుండా ఎందుకు చేయలేరు!? వీటికి సమాధానం ఉందా!ఇవన్నీ ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ లో భాగమే కదా.!
ఇవన్నీ నియంత్రించకూడా ట్రాఫిక్కు రూల్స్ పేరుతో ఎలా నియంత్రిస్తారండి!బందరు రోడ్డుకు ప్యార్లాల్ రోడ్ ఉందా.?ప్స్క్రబిడ్జి నుంచి ఆక్రమణలు వల్ల ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తం కాదా? పడవల రేవు వంతెన వద్ద చేపల మార్కెట్ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేవా,నవరంగ్ రోడ్డు,మ్యూజియం రోడ్డులో ట్రాఫిక్ నిబంధనలు అమలు జరుగుతున్నాయా.? చెప్పండి.!



ఒకే హైవే వెంట రాంగ్ రూట్ నియంత్రణ జరుగుతుందా.? విజ్ఞులు,విజ్ఞానవేతలు, రాజకీయ నాయకులు ఆలోచించండి.
సామాన్యుడు ఆదాయం పెరగలేదు.మీరు ఇంత జరిమానా వేస్తే చాలా కష్టం చివరికి పేదవాడు పోలీసుల ట్రాఫిక్ రూల్స్ ఒత్తిడి వల్ల చనిపోవాల్సిందే.! సగటు కుటుంబ ఆదాయం పెరగలేదు.
మీరు చెప్పిన వాటిల్లో ఎదో ఒకటి లేకుండా బైటకు వస్తే జరిమానా కట్టాలి.అంత డబ్బులు మా దగ్గర లేవు.జైలు లో పెట్టండి.అదే ప్రజల ముందు ఉన్న ఒకే ఒక మార్గం.! ప్రభుత్వం, మంత్రివర్గం, న్యాయవ్యవస్థ,జిల్లా యంత్రాంగం,అధికారులు, ఆలోచించండి.
ప్రజల పక్షాన మాట్లాడండి. లేదంటే ప్రజలు తిరుగుబాటు చేస్తారు.

# మండలిలో రుషికొండ రచ్చ

(మొదటి పేజీ తరువాయి)

విశాఖ రుషికొండ భవనాల వ్యవహారం మీద అధికార విపక్షాల మధ్య మాటల మంటలే చెలరేగాయి. ఏపీలో అమరావతి రాజధాని ప్రాంతంలో తాత్కాలిక భవనాలకు పెద్ద ఎత్తున ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేశారని వైసీపీ ఎమ్మెల్సీలు విపర్శించారు. దాంతో అధికార కూటమి నుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయింది విశాఖలో రుషికొండ భవనాలకు ప్రజా ధనం దుర్వినియోగం చేయలేదా అని కూటమి పక్షం నుంచి విమర్శలు వచ్చాయి. దానికి బొత్స బదులిస్తూ రుషికొండ భవనాల విషయంలో అవినీతి జరిగింది అన్నది కనుక ఉంటే సమగ్రమైన విచారణ జరిపించాలని సవాల్ చేశారు. తప్పు ఎవరు చేసినా ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలని ఆయన కోరారు. అంతే తప్ప రుషికొండ మీద అవినీతి అని చెప్పడం బురద జల్లి పోవడమేంటి అని ఆయన నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భవనంగా దానిని నిర్మించామని కూటమి ప్రభుత్వం దానిని వాడుకోలేకపోతోందని బొత్స ఎద్దేవా చేశారు. రుషికొండ మీద పర్యావరణం దెబ్బ అని అంటున్నారని అంతకు ముందు అక్కడ టూరిజం వారి హరితా భవనాలు కట్టించలేదా అని ప్రశ్నించారు. రుషికొండ భవనాలను నిర్మించిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించారని ఆయన ప్రశ్నించారు. దానికి మంత్రి అచ్చెన్నాయుడు బదులిస్తూ రుషికొండ భవనాలకు చెల్లింపు కాదని అదే కాంట్రాక్టర్ వేరే పనులు చేసినందున వాటికి మాత్రమే వంద కోట్లు చెల్లించామని చెప్పారు. తమది కక్ష సాధింపు ప్రభుత్వం కాదని అందుకే వైసీపీ హయాంలో నిర్మాణాలు చేసినా బిల్లులు చెల్లించామని అన్నారు. ఇదిలా ఉంటే అమరావతి సచివాలయం ఇతర భవనాలు తాత్కాలికమైనవి అని వాటి కోసం అప్పట్లో 10 లక్షల కోట్ల రూపాయలు చెల్లించి కట్టడం ప్రజా ధనం వృధా కాదా అని బొత్స ప్రశ్నించారు. తాత్కాలిక భవనాలు అని ఎవరు చెప్పారని కూటమి సభ్యులు నిలదీశారు. ఈ రోజున కూటమి ప్రభుత్వం శాశ్వత భవనాలు వేరే చోట టెండర్లు పిలిచినపుడు ఇవి తాత్కాలికమైనవి అవుతాయి కదా మీరే అంతా చేస్తూ చెబుతూ మమ్మల్ని అంటారేమిటి అని బొత్స అన్నారు. ఈ భవనాలూ ఉంటాయి ఆ భవనాలూ ఉంటాయి. రెండూ ప్రభుత్వానివే రెండూ శాశ్వతమైనవే అని కూటమి నుంచి మంత్రులు బదులిచారు. పెద్ద ఇల్లు చిన్న ఇల్లు మాదిరిగా ఇన్ని కట్టడాలూ ఇన్ని భవనాలూ అవసరమా అని బొత్స నిలదీశారు. ఈ విధంగా ప్రభుత్వం ప్రజల సొమ్ము విచ్చలవిడిగా ఖర్చు చేయడం భావ్యమా అని కూడా ప్రశ్నించారు. మరి ప్రజా వేదిక ప్రజల సొమ్ముతో కట్టినదే కదా దానిని ఎందుకు కూల్చారు అని టీడీపీ ఎమ్మెల్సీ అనూరాధ విపక్ష వైసీపీని ప్రశ్నించారు. ఇలా సభలో బడ్జెట్ మీద చర్చ కంటే ఇతర అంశాలు రాజకీయ ప్రస్తావనలు సవాళ్ళూ ప్రతిసవాళ్ళ మీదనే చర్చ సాగడం విశేషం. మరో వైపు చూస్తే సభ నుంచి బయటకు వచ్చిన బొత్స మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ప్రభుత్వం సరైన సమాధానాలు చెప్పలేక మండలిలో కుప్పిగంతులు వేసిందని విమర్శించారు. అవినీతి చేశామని వైసీపీ ప్రభుత్వం మీద విమర్శలు చేస్తున్నారని దేని విషయంలో అవినీతి జరిగిందో విచారణ జరిపించడంలో ఎందుకు కూటమి ప్రభుత్వ పెద్దలు వెనకంజ వేస్తున్నారని ప్రశ్నించారు.

# ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను నెం.1గా తీర్చిదిద్దుతాం

## : మంత్రి నారా లోకేశ్

అమరావతి,మార్చి03:ఆంధ్ర ప్రగతి:
అభ్యసన ఫలితాలే లక్ష్యంగా పాఠశాల విద్యలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఉండవల్లి నివాసంలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఏపీ (లీప్), జీవో 117 రద్దు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై కూటమి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ 3 గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యావ్యవస్థలో సమూలన ప్రక్షాళన చేసి, దేశంలోనే ఏపీ విద్యావ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయానికి అనుగుణంగా తాను విద్యాశాఖ మంత్రిగా సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను నెం.1గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, తద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించవచ్చని తెలిపారు. విద్యావ్యవస్థ కోట్లాదిమంది జీవితాలపై ప్రభావాన్ని చూపుతుందన్నారు. యువగళం పాదయాత్ర చేస్తున్న సమయంలో జీవో 117 దుష్ఫలితాల గురించి అనేక మంది నాయకులు తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం కారణంగా గత ఐదేళ్లలో



ప్రభుత్వ పాఠశాలల్లో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారని చెప్పారు. వారంతా ప్రైవేటు స్కూళ్ల వైపు మళ్లారని తెలిపారు. గత పాలకుల వైఫల్యాన్ని అసర్ నివేదిక తేటతెల్లం చేసిందని చెప్పారు. 2024 నివేదిక నైపుణ్యాలలో క్షీణతను తెలియజేస్తుంది. 8వ తరగతి విద్యార్థుల్లో 55% మంది విద్యార్థులు కనీసం భాగహారం చేయలేకపోతున్నారు. 10వ తరగతిలో గ్రేడ్-3 విద్యార్థుల్లో 9 మందికి ప్రాథమిక సంఖ్యా నైపుణ్యాలు కూడా లేవు. పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ 2021-22 నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ విద్య శిక్షణ డొమైన్‌లో 60 పాయింట్లు సాధించింది. ఇది పెద్ద రాష్ట్రాల సగటు 66 కంటే తక్కువ. గత ప్రభుత్వం చేసిన పొరపాటును సరిదిద్దేందుకు జీవో 117ను రద్దు చేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. పాఠశాల విద్యలో ఫీజు రీఎంబర్స్ మెంట్, స్కూల్ బ్యాగ్స్, గుడ్లు, చిక్కీలకు రూ.4,300 కోట్లకు పైగా బకాయిలు పెట్టారు. ఎటువంటి ముందస్తు వ్యూహం లేకుండా సీబీసీబీఎస్ఈ, ఐబీల పేరుతో హడావిడి చేశారు.

# పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి

**-పిజిఆర్ఎస్ కు 196 దరఖాస్తులు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి, 03:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించి రీ ఓపెన్ అయిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సరైన రీతిలో ఎండార్స్ చేయకపోవడం వల్లే పదేపదే దరఖాస్తులు వస్తున్నాయని... సానుకూల దృక్పథంతో ఆలోచించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నంద్యాల, ఆత్మకూరు, డోన్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ల లాగిన్ లలో 8, డోన్ ఆర్డిఓ లాగిన్ లో 4, డిఐజి లాగిన్ లో 3, డీఎస్ఓ లాగిన్ లో 3, డిపిఓ లాగిన్ లో 2 దరఖాస్తులు రీ ఓపెన్ అయ్యాయని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్




లకు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏ లో వున్న 37 దరఖాస్తులు, పెండింగ్ లో ఉన్న 4 రీ ఓపెన్ ధరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని భూ సమస్యలకు రెవిన్యూ అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.**

1) దొర్నిపాడు మండలం గుండుపాపుల గ్రామ కాపురస్తురాలు రజినీ తనకు వివాహమై ఏడు సంవత్సరాలు అయిందనీ నా భర్త ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ లో మరణించాడని తనకు మూడు సంవత్సరాల కొడుకు ఉన్నాడని జీవనాధారం కోసం వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

2) నందికొట్కూరు మండల కేంద్రంలోని ఎబిఎం పాలెంకు చెందిన రాజేంద్ర ప్రసాద్ తనకు మద్దిగట్ల



గ్రామ పొలిమేరలో సర్వే నంబర్ 58 లో 3.50 ఎకరాల భూమి పూర్వపు పెద్దల నుండి సాగులో ఉందని ఇందుకు సంబంధించి ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

3) పగిడ్యాల మండలం ఎన్.ఘణపురం గ్రామానికి చెందిన శివలీల తనకు పోలియో వలన రెండు కాళ్ళు లేవని ఎలాంటి ఆధారం లేని నాకు మూడు చక్రాల బండిని మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 196 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఏల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# “వినికిడి లోపానికి కారణాలు అవగాహనా కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 03:
“చెవుడు కారణాలు – నివారణ మార్గాలు “ అవగాహనా కార్యక్రమం పురస్కరించుకొని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీ కార్యక్రమం లో డాక్టర్ వెంకటరమణ మాట్లాడుచు, పిల్లలలో, పెద్ద వాళ్లలో సాధారణంగా వచ్చే వినికిడి సమస్యలకు ప్రధాన కారణం – పుట్టుకతో చెవి మూసుకుపోవడం, వినికిడి సమస్యతో




పుట్టడం, చెవిలో గులిమి పేరుకుపోవడం, చెవి లోపల కర్ణబేరి చిల్లు పడటం, చెవిలో ధీర్ఘ కాలంగా చీము కారడం, శబ్ద కాలుష్యం, ప్రమాదాలలో తలకు గాయాలు అవ్వడం, చెవి నుండి రక్తం కారడం, వైద్యుల సలహాలు, సూచనలు లేకుండా చెవి నొప్పికి, చీము కారడానికి సంబంధం కాని చెవి మందులు వాడటం, వయసు పెరిగేకొద్దీ వినికిడి లోపం రావడం, పిల్లలు, పెద్దలు చెవులలో ఇబ్బంది అనిపించినప్పుడు బలపాలు, పెన్నులు, పెన్సిల్స్, పిన్నుసులు పెట్టుకొని తిప్పడం వలన చెవి లోని కర్ణభేరి చిరిగి రంధ్రం కావడం వలన చెవుడు వచ్చే ప్రమాదం ఉంటుందని, చెవులకు సంబందించిన సమస్యలు వచ్చినప్పుడు తప్పనిసరిగా సంబంధిత చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులను సంప్రదించి, వారి సలహాలు, సూచనల మేరకు చికిత్సలు పొంది, మందులు వాడాలని, సొంత వైద్యం, నాటు వైద్య పద్ధతులు పాటించరాదని, ఈ విషయాలపై క్షేత్ర స్థాయిలో ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహనా కల్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా వెంకటరమణ అన్నారు. ఈ ర్యాలీ లో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కాంతారావు నాయక్, ఎన్. హెచ్. ఎమ్. జిల్లా అధికారి డాక్టర్ అంకిరెడ్డి, ఎమ్. సి. హెచ్. అధికారి ప్రసన్న లక్ష్మి, డెమో రవీంద్ర నాయక్, స్టాటిస్టికల్ అధికారి సుజాత, పారామెడికల్ సిబ్బంది గురప్ప, శివరాం, జగదీష్, హరినాథ్ రెడ్డి, మస్తానయ్య, డ్రైవ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా మహిళా సాధికారత వారోత్సవాలు.

**-నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో యోగ కార్యక్రమం నిర్వహణ.**

**-జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిదిలో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించిన నంద్యాల జిల్లా పోలీస్ అధికారులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 03:
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ మంద.జాలలి ఆల్ఫోన్స్ ఆద్వర్యంలో మార్చి 3 న సోమవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యలయం మైదానంలో యోగ కార్యక్రమం నిర్యహించారు.అంతేకాక జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో మహిళలకు పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా “యోగ” శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సాధించిన ప్రగతిని గురించి, మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యలు గురించి అవగాహన కల్పించేందుకు, మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యోగా, మెడిటేషన్ అనేవి భారతీయ సంస్కృతిలో ఒక భాగమని, ఇవి మన శరీరం, మనస్సులను సమతుల్యం చేస్తాయని, వీటిని అభ్యసించడం ద్వారా మానసిక వత్తిడిని జయించ గలుగుతామని, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని, మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, యోగా అభ్యాసం ద్వారా మనం పొందే ఉపయోగాలు అనేకమని, ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో యోగాసనాలు గురించి తెలుసుకొని వాటిని ఆచరించాలని పోలీసు అధికారులు సూచించారు

# పోలీసు “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమానికి 72 ఫిర్యాదులు.

**-విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**

**-అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ మార్చి 03:నంద్యాల జిల్లా ఇన్చార్జి ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి 72 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే “ప్రజా సమస్యల పరిష్కార వేదిక “కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా %ూ.+.=.ూ% ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ.

**-బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి, 03:
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మూడు చక్రాల సైకిళ్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వికలాంగ లబ్ధిదారులకు వీల్ చైర్ లను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా వికలాంగులకు వీల్ చైర్లు, దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లను కలెక్టర్ పంపిణీ చేసారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వీల్ చైర్ కావాలని దరఖాస్తు చేసుకున్న ఐదు మంది వికలాంగుల లబ్ధిదారులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో వీల్ చైర్ 8000 రూపాయల విలువగల 5 వీల్ చైర్లను ఐదు మంది వికలాంగ లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. అలాగే ఆరు మంది దివ్యాంగ విద్యార్థులకు 30 వేల రూపాయల విలువ చేసే ల్యాప్ ట్యాప్ లను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇకనుండి వీల్ చైర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వీల్ చైర్ లను ఇంటి వద్దనే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వికలాంగుల సంక్షేమ అధికారులను ఆదేశించారు. ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన కోసం సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతోందని... ఈ మేరకు అన్ని మండలాలలో కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కృషి చేస్తానని జిల్లా, డివిజన్, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. పిజిఆర్ఎస్ హాల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అన్ని శాఖల జిల్లా ఉన్నతాధికారులు సంతకాలు చేసారు.

# మున్సిపల్ కార్మిక సమస్యల పరిష్కారానికై నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 03:
మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల లో నూనె పల్లె నుండి ర్యాలీగా బయలుదేరి వందలాదిమంది మున్సిపల్ కార్మికులు మహిళలంతా కలెక్టరేటను ముట్టడించడం జరిగింది. గంటకు పైగా న్యాయమైన మా సమస్యలు పరిష్కారం కోసం అసెంబ్లీలో చర్చించి ఏఐటియుసి కార్మిక సంఘంతో చర్చలు జరిపి న్యాయమైన మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని ఏఐటియుసి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్య ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డి .శివ బాలకృష్ణ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి .శ్రీనివాసులు పట్టణ అధ్యక్షులు భువన శ్రీనివాసులు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఓబులేసు నంద్యాల మున్సిపల్ యూనియన్ నాయకులు రంజిత్ , ప్రతాప్ ఆత్మకూరు మున్సిపల్ యూనియన్ నాయకులు బిసన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన ధర్నా ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి .శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్య. బాలకృష్ణ మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో కాంట్రాక్టు విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని రావడానికి సన్నద్ధమవుతుంది దీన్ని ఉపసంహరించుకొని మున్సిపల్ కార్మికులందరినీ




రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అనేక సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న పి ఎఫ్, ఎస్ ఐ సమస్యను పరిష్కరించి సమాన పనికి సమాన వేతనం, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 35 వేలకు పెంచి, మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాల అమలు చేసి మున్సిపల్ కార్మికులు విధులలో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి,ఎక్స్గ్రేషియా చెల్లించాలి ,ఉద్యోగ భద్రత కల్పించాలి గత శాసనసభ ఎన్నికల కన్నా ముందు జరిగిన సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను పరిష్కరించాలి మున్సిపల్ రంగంలో కాంటాక్ట్ విధానం రావడం వలన కాంట్రాక్టర్కు బానిసగా కార్మికులు ఉండవలసి వస్తుందని శ్రమ దోపిడీ జరుగుతుందని కార్మికుల జీవితాలకు భద్రత ఉండదని దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం చేయకపోతే ఈ నెల 11వ తారీఖున చలో విజయవాడ సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడికి సిద్ధం కావాల్సి వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ ఈ లోపే ఏఐటీయూసీ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించి మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి పూను కోవాలని సందర్భంగా హెచ్చరించారు .

ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివరాం ,మస్తాన్, ఎస్తేరమ్మ మస్తానమ్మ ,లలితమ్మ ,చిన్నమ్మ దానిమ్మ, జయమ్మ ,వందలాది మంది మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 4 మార్చి 2025

# అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో వ్యాస రచన పోటీలు




ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ మార్చి 03:(నంద్యాల జిల్లా ఇంఛార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు పర్యవేక్షణలో నేడు అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లాలోని వివిధ స్కూల్ మరియు కాలేజీలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని 'మహిళల సాధికారత, హక్కులు, సమానత్వం' వంటి కీలక అంశాలపై తమ అభిప్రాయాలను వ్యాస రచన పోటీల ద్వారా వ్యక్తపరిచారు. నంద్యాల జిల్లా పోలీస్ అధికారులు విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.సమాజంలో మహిళల పాత్ర, రక్షణ, హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.అనంతరం ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్స్, రోడ్డు ప్రమాదాలు మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 , నంద్యాల పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 9154878120 మరియు ల్యాండ్ నెంబరు 08514 225097 నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.

# మహిళా దినోత్సవంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ఆహ్వానం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 03:
ప్రపంచ మహిళా దినోత్సవంకు హాజరుకావాలని నంద్యాల జిల్లా బధిర మహిళా సంఘం ( మూగ చెవిటి సంఘం ) ప్రతినిధులు మూగి. వినీత, పాశం. వెంకట కళ్యాణి, అనూష, దివ్యాంగ సంఘ జిల్లా నాయకులు భార్గవర్ధన్ లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆహ్వానించారు.
సోమవారం నంద్యాల పట్టణం లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి బదిర ( మూగ చెవిటి ) మహిళా సంఘం జిల్లా ప్రతినిధులు ఆహ్వానం అందించి వారు మాట్లాడుతూ ఈ నెల 8 వ తేదీన నంద్యాల సంజీవనగర్ లోని సూరజ్ హోటల్ లో దివ్యాంగ మహిళా సంఘం ( బదిర మహిళలు ) ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని, 13 జిల్లా ల నుంచి సుమారు 100 మంది మూగ, చెవిటి మహిళలు పాల్గొంటున్నారని, దివ్యాంగ మహిళను ప్రోత్సహించేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హాజరుకాగలరని, తాము ఆహ్వానించినట్లు వారు తెలిపారు. మా ఆహ్వానం స్వీకరిస్తున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పడం సంతోషాన్నిచ్చిందన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల పై డి యం హెచ్ ఓ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి.

**-భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ.జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 03:
నంద్యాల జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్ లలో లక్షలు లక్షలు రూపాయలు తీసుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డి యం హెచ్ ఓ నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ ఆరోపించారు. నంద్యాల పట్టణంలో వున్న ప్రైవేట్ హాస్పిటల్ లను జిల్లా అయినా తరువాత ఏనాడైనా తనిఖీలు నిర్వహించ్చారా అని వారు సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో సరైన వసతులు లేవని ప్రయివేట్ హాస్పిటల్ లను ఆశ్రయిస్తే లక్షలు లక్షలు రూపాయలు తీసుకొని శవాలను అప్పజేపుతున్నారని వారు ఆరోపించారు. ఒక హాస్పిటల్ నుండి వేరొక హాస్పిటల్ కు సిఫ్ట్ అయితే మళ్ళీ మొదటి నుండి పరీక్షలు నిర్వహించాలని లేకపోతే వెనక్కి తీసుకెళ్లాలని దూరభూషనాలు ఆడుతున్నారని నిర్లక్ష్యం తో ప్రాణాలు పొతే హాస్పిటల్ డబ్బులు చెల్లించనిదే మృతదేహాన్ని కూడా ఇవ్వమని దాడులు జరిగిన సందర్బాలు కోకొల్లలుగా వున్నా ఇక్కడి అధికారులు మాత్రం అలాంటి వారి పట్ల ప్రేమ ఒలకబోస్తు మృతదేహాల మీద తాండవం ఆడుతున్నారని వారు ఏద్దేవా చేశారు డి యం హెచ్ ఓ కి ఏమాత్రం చిత్తశుద్ధి వున్న వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ లపై తనిఖీలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.ం

# రాయల్ చాయ్ కేఫ్ అండ్ బేకరీ ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 03::
నంద్యాల పట్టణంలోని చాముకాల్వ సమీపంలో ఏర్పాటు చేసిన రాయల్ చాయ్ కేఫ్ అండ్ బేకరీ ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నిర్వాహకులు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని అలాగే ఇలాంటి షాప్స్ మరెన్నో ఏర్పాటు చేయాలని వారితోపాటు మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , ఎస్ డి పి ఐ అతావుల్లా ఖాన్ , గోవింద నాయుడు , దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయండి

**సర్వేలను వేగవంతంగా, నాణ్యతగా పూర్తి చేయించండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 03:
వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి ఎద్దడినిని ఎదుర్కొనేందుకు పక్కా ప్రణాళిక రూపొందించి ఆ మేరకు బోర్ వెల్స్ డీపనింగ్, ఫ్లషింగ్, పైప్ లైన్ల మరమ్మత్తులను చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది చేపట్టిన పి4 సర్వే 15 శాతం పెండింగ్లో ఉందని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పెండింగ్లో ఉన్న 38 శాతం ఎంఎస్ఎంఈ సర్వేతో పాటు వర్క్ ఫ్రం హోం, మిస్సింగ్ ఎంప్లాయిస్, మిస్సింగ్ సిటిజన్ హౌస్ హోల్డ్ డేటా, చైల్డ్ ఆధార్ అప్డేట్ తదితర సర్వేలన్నీ నిర్ణీత కాల వ్యవధిలోగా పూర్తి చేయాలన్నారు. సిరివెళ్ల మండలంలో అన్ని పారామీటర్ల సర్వేలో వెనుకబడి ఉందని పనితీరు మెరుగుపరుచుకుని వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఖచ్చితంగా ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల సమయంలో పిల్లల ఆరోగ్యం సరిగా చూసుకోవడంతో పాటు పౌష్టికాహారాన్ని అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ మాట్లాడుతూ రెవిన్యూ పరంగా భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న రీ సర్వే, మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారానికి తాసిల్దార్లు, ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీస్ టాక్స్ సరైన పద్దుకు జమచేయండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 03:**
ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతం నుండి మినహాయింపయ్యే సర్వీస్ టాక్స్ సరైన పద్దు క్రింద జమయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఈఎస్ఐ (సర్వీస్ టాక్స్) మినహాయింపు పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతం నుండి ప్రతి నెల సర్వీస్ టాక్స్ చెలిస్తున్నారా లేదా ? ఒకవేళ మినహాయింపు అయ్యే ఈఎస్ఐ సర్వీసు టాక్స్ ఏ పద్దు క్రింద జమ అవుతుందనే అంశాలపై జిల్లా అధికారులకు అవగాహన ఉండాలన్నారు. సర్వీసు టాక్స్ చెల్లించడం ద్వారా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఈఎస్ఐ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్స పొందే అవకాశం ఉంటుందన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. వచ్చే సోమవారం అన్ని శాఖల్లో ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వివరాలతో హాజరు కావడంతోపాటు సర్వీసు టాక్స్ ఏ పద్దు క్రింద జమ అవుతుందనే విషయాలపై సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఈఎస్ఐ కార్పొరేషన్ బ్రాంచ్ మేనేజర్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలకు సంబంధించి వారిని ఈఎస్ఐలో నమోదయ్యే విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, ఈఎస్ఐ కార్పొరేషన్ బ్రాంచ్ మేనేజర్ దుర్గ ప్రసాద్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు

# టెలిఫోన్ ఆవిష్కర్త శాస్త్రవేత్త అలెగ్జాండర్ గ్రహంబెల్ సేవలు చిరస్మరణీయం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**



ఆంధ్ర ప్రగతి డోన్ మార్చి 03:
మార్చి 3 న టెలిఫోన్ ఆవిష్కర్త శ్రీ అలెగ్జాండర్ గ్రహంబెల్ జయంతి సందర్బంగా. డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో అలెగ్జాండర్ గ్రహంబెల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు. అలెగ్జాండర్ గ్రాహంబెల్ మార్చి 3 - 1847 జన్మించారు. ప్రాథమిక విద్యను తండ్రి వద్దే అభ్యసించిన గ్రాహంబెల్ ఎడింబరోలోని రాయల్ హైస్కూల్లో చదువుకుని, పదహారేళ్లకల్లా అక్కడే వక్తృత్వం, సంగీతాలను నేర్పించే పనిలో చేరాడు. తల్లి క్రమేణా వినికిడి శక్తిని కోల్పోవడంతో ఆమెతో మాట్లాడే క్రమంలో సంజ్ఞలతో భావ వ్యక్తీకరణలో ఆరితేరాడు. ఆమె నుదిటి ఎముకకు దగ్గరగా ఒక రకమైన ఉచ్చారణతో మాట్లాడే ప్రయత్నంలో ధ్వని శాస్త్రాన్ని అర్థం చేసుకున్నాడు. ఆపై ఎడింబరో విశ్వవిద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాలు చదివి అమెరికాలోని బోస్టన్ విశ్వవిద్యాలయంలో 'గాత్ర సంబంధిత శరీర శాస్త్రం' (వోకల్ ఫిజియాలజీ)లో ప్రొఫెసర్‌గా చేరాడు. పగలంతా బోధిస్తూ, రాత్రంతా మేలుకుని ప్రయోగాలు చేసేవాడు. ఆ కృషి కారణంగానే తీగల ద్వారా శబ్ద తరంగాలను పంపగలిగే టెలిఫోన్‌ను కనిపెట్టగలిగాడు. దీనిపై 1876లో ఆయనకు లభించిన పేటెంట్ అమెరికాలోనే శాస్త్రరంగంలో మొదటిది. ఆపై ఆప్టికల్ టెలికమ్యూనికేషన్స్, ఏరోనాటిక్స్ రంగాల్లో కూడా అనేక ఆవిష్కరణలు చేశాడు. నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ వ్యవస్థాపకుల్లో గ్రాహంబెల్ కూడా ఒకరు. గ్రాహంబెల్ ను చాలామంది టెలిఫోన్ ఆవిష్కర్తగా గుర్తుంచుకున్నా ఆయన వివిధ రంగాలలో ఆసక్తిని కనబరచాడు.1880 వ సంవత్సరంలో టెలిఫోన్ ఆవిష్కరణకు గాను ఫ్రెంచి ప్రభుత్వం వోల్టా పురస్కారాన్ని ఇచ్చి సత్కరించింది.అనేక పరిశోధనలు చేసి మానవజాతికి మహోపకారం చేసిన మహనీయులు అలెగ్జాండర్ గ్రహంబెల్ .టెలిఫోన్ రూపొందించి సమాచార రంగంలో గొప్ప విప్లవానికి నాంది పలికారు.నేడు ఈ ఫోన్ మొబైల్ ఫోన్లలో, స్మార్ట్ ఫోన్ల రూపంలో అనేక విషయాలు, సమాచారం నిమిషాలలో అందిస్తుంది. ఈ విధంగా శ్రీ గ్రహంబెల్ గారు ఇప్పటికీ టెలిఫోన్ రూపంలో మనతో మాట్లాడుతూనే ఉన్నారు. సమాజానికి సేవలు అందించిన మహనీయులను అనుక్షణం స్మరించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# సైనికుల కుటుంబాలకు ఉచిత వైద్యం అందించడం అభినందనీయం.

**-మూగ, చెవిటి పిల్లల తల్లిదండ్రుల కష్టం వర్ణనాతీతం.**

**-వైద్య సేవల్లో నంద్యాల జిల్లాను మొదటి స్థానంలో నిలుపుదాం.**

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 03:
దేశ రక్షణలో సైనికుల త్యాగం వెలకట్టలేనిదని, వారి కుటుంబాలకు ఉచిత వైద్యం అందించడం ప్రతి వైద్యుడు అదృష్టంగా భావించాలని, మూగ, చెవిటి పిల్లల తల్లిదండ్రుల కష్టం వర్ణనాతీతమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా నంద్యాల మధు మణి ఆసుపత్రి ఆవరణలో నంద్యాల భారతీయుల వైద్యుల సంఘం ఆధ్వర్యంలో వీర సైనికునికి వందనం పేరుతో ఆర్మీ, నేవి, ఎయిర్ ఫోర్స్ లలో పనిచేస్తున్న సైనికులకు, వారి కుటుంబ సభ్యులకు నంద్యాలలోని అన్ని ప్రయివేట్ ఆసుపత్రుల్లో ఉచిత ఓ పి డి చికిత్సలు, వినికిడి లోపల ఉన్న నిరుపేదలకు ఉచితంగా చెవిటి మిషన్లు ( వినికిడి యంత్రాలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ దేశ సేవలో సైనికుల త్యాగం గొప్పదని వారికీ, వారి కుటుంబాలకు ప్రయివేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందించడం అభినందనీయం అన్నారు. అలాగే మధు మణి ఆసుపత్రి ఆధ్వర్యంలో డాక్టర్ మధుసూదనరావు రూ 1000/- విలువైన వినికిడి పరీక్ష పూర్తిగా ఉచితంగా, వినికిడి సమస్యల వారికి ఉచిత పరీక్షలు చేయడం, పుట్టు, మూగ, చెవిటి పిల్లలు
శబ్దాలు విన్నా తిరిగి చూడని పిల్లలు, రెండు అక్షరాల పదాలు అత్త, మామ, అమ్మ,అని కూడా పలుకలేకపోయిన నిరుపేదలకు ఉచితంగా వినికిడి యంత్రాలు అందించడం, 2-3 సంవత్సరాలైనా అందరి పిల్లల మాట్లాడకపోయిన వారిరెండు చెవులకు 13 లక్షల విలువైన కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీని మధుమణి నర్సింగ్ హోమ్ నందు డా. ఎన్. టి. ఆర్ వైద్య సేవ %ం% సీఎంఆర్ఎఫ్ ద్వారా ఉచితంగా చేయడం అభినందనీయం అన్నారు. భారతదేశంలో నంద్యాల లాంటి చిన్న జిల్లాలలో 150 ఇంప్లాంట్ ఆపరేషన్లు చేసిన ఏకైక ఆసుపత్రి మధుమణి నర్సింగ్ గర్వాంగా ఉందన్నారు. అందరు డాక్టర్ల సహకారంతో నంద్యాల జిల్లాను వైద్య సేవల్లో మొదటి స్థానం నిలుపుదాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. నంద్యాల వైద్యుల బృందంను త్వరలో ఢిల్లీలోని డిఫెన్స్ మంత్రి వద్దకు తీసుకెళ్లుతానని ఆమె చెప్పారు. రాష్ట్రంలోనే నంద్యాల వైద్యుల ఉచిత సేవలు గొప్పవని చాటుద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్ ఎం డి ఫయాజ్, ఎంపీ శబరి గురువు లు డాక్టర్ ఫణిందర్, నంద్యాల ఐ ఎం ఏ అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదనరావు, జి. రవికృష్ణ, డాక్టర్లు నాగమణి, మాధవి, మణిదీఫ్, ఎం. వెంకట మస్తానయ్య, రోహిత్, తదితర వైద్యులు ఉన్నారు.



# సైనికులకు నంద్యాల ఐఎంఏ ఉచిత వైద్య సేవలు

-ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.

-పుట్టుకతో వినికిడి లోపం ఉన్నవారికి కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్స గొప్పవరం ఎన్ఎండి ఫయాజ్.










**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 03:**
నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో సోమవారం మధుమణి నర్సింగ్ హెూమ్ సమావేశ భవనంలో “వీర సైనికునికి వందనం” పేరిట సైనికులకు, సైనికుల కుటుంబాలకు నంద్యాల ఐఎంఏ వైద్యుల ఆసుపత్రులన్నిటిలో నిరంతర ఉచిత వైద్య సేవా కార్యక్రమాన్ని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి , టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్ లాంచనంగా ప్రారంభించారు.

సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం మరియు సైనికులకు సేవా కార్యక్రమాల ప్రారంభోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్. ఎం. డి.ఫయాజ్, ఐ ఎం ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ముందుగా మధుమణి ఆసుపత్రి చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్ పుట్టుకతో వచ్చే వినికిడి సమస్య కు తమ ఆసుపత్రిలో చేసే కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సల గురించి వివరించారు.

ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా నంద్యాల వైద్యులు ఆర్మీ,నేవీ, ఎయిర్ ఫోర్స్ లలో పనిచేస్తున్న సైనికులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత ఓ పి డి సేవలు అందించడానికి ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ దృష్టికి తీసుకువెళ్లి నంద్యాల స్ఫూర్తిగా దేశవ్యాప్తంగా వైద్యులు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించడానికి కృషి చేస్తామన్నారు. ప్రపంచ వినికిడి దినోత్సవం ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పుట్టుకతో వినికిడి లోపం ఉన్నవారికి 8 లక్షల రూపాయల విలువచేసే కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు మధుమణి



ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్ నంద్యాలలో 150 మందికి చేయడం అభినందనీయమన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్.ఎం.డి. ఫయాజ్ మాట్లాడుతూ వినికిడి లోపం ఉన్నవారి సంఖ్య ప్రతియేటా పెరుగుతున్నదని, దాదాపు ప్రతి సంవత్సరం లక్ష మంది వినికిడి లోపంతో దేశంలో పుడుతున్నారని,మన రాష్ట్రంలో లక్షల రూపాయలు వెచ్చించి వీరికి అవసరమైన కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఎన్టీఆర్ వైద్య సేవ కింద అందజేస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలిపారు. నంద్యాలలో ఈ శస్త్ర చికిత్సలు రాయలసీమలోనే మొట్టమొదటిసారిగా మధుమణి ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురావడం హర్షనీయమన్నారు.డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ సైన్యంలో, నావిక,వాయు దళాలలో ప్రస్తుతం పనిచేస్తున్న సైనికులకు,వారి కుటుంబ సభ్యులకు నంద్యాలలో ఉన్న ఐఎంఏ వైద్యుల ఆసుపత్రులన్నిటిలో నిరంతర ఓపిడి ఉచిత సేవలు వీర సైనికునికి వందనం, సెల్యూట్ టు సోల్జర్ అన్న పేరు మీద ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు. సైనికులు దేశ రక్షణలో చేస్తున్న త్యాగాలకు కృతజ్ఞతా పూర్వకంగా నంద్యాల వైద్యులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. దీనికి సంబంధించిన వివరాలు అన్ని ఆసుపత్రులలో ఓ పి డి విభాగంలో ఉంచడం జరుగుతుందన్నారు. సైనికులు వారి కుటుంబ సభ్యులు ఈ చిరు సేవా కార్యక్రమాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు. ఆసుపత్రులలో ప్రదర్శించే ఈ సేవా కార్యక్రమానికి సంబంధించిన వివరాలతో కూడిన వాల్ పోస్టర్ లను డాక్టర్ బైరెడ్డి శబరి, ఎన్.ఎమ్.డి.ఫయాజ్, డాక్టర్ రవి కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధుమణి చారిటబుల్ సొసైటీ తరఫున ఎంపీ బైరెడ్డి శబరి, ఎన్.ఎం.డి ఫయాజ్ చేతుల మీదుగా వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా ఈరోజు ఉచితంగా చేసే వినికిడి పరీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ నాగమణి, డాక్టర్ మాధవి,డాక్టర్ మణిదీప్, డాక్టర్ కార్తీక్ డాక్టర్ పెసల సునీత, ఆడియాలజిస్ట్ మస్తానయ్య, అధిక సంఖ్యలో కాక్లియర్ ఇంప్లాంట్ సస్త్రర చికిత్సలు చేయించుకున్న బాలలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన మాస్టర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 03:**
విశాఖపట్నంలో జరిగిన బెంచ్ ప్రెస్ ఏడవ రాష్ట్ర స్థాయి పోటీలలో మాస్టర్ స్కూల్ విద్యార్థి జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించి గోల్డ్ మెడల్ పొందడం జరిగిందని, రాష్ట్రస్థాయి నాలుగవ డెడ్లిఫ్ట్ పోటీలలో మూడవ బహుమతి పొందడం జరిగిందని బ్రాంజ్ మెడల్ అందుకున్నారని మాస్టర్ స్కూల్ కరస్పాండెంట్ హలీమా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో హలీమా మాట్లాడుతూ రాష్ట్ర రాష్ట్రస్థాయిలో పలు జిల్లాల నుంచి వందలాది మంది విద్యార్థులు ఈ పోటీలకు హాజరు కావడం జరిగిందని మొట్టమొదటిసారిగా పాల్గొన్న మా విద్యార్థి ఒకేసారి రెండు బహుమతులు గెలుచుకోవడం చాలా ఆనందకరమని తెలియజేశారు. ఈ సందర్భంగా కోచ్ పుల్లయ్య కి అభినందనలు తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి రూ20 వేల విరాళం అందించిన పూర్వ విద్యార్థి.



**ఆంధ్ర ప్రగతి రుద్రవరం మార్చి 03:**
మండల కేంద్రం రుద్రవరంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2002 నుంచి 2007 వ సంవత్సరం వరకు చదివిన పూర్వ విద్యార్థి సింగతల మహేశ్వరరెడ్డి తమ తోటి విద్యార్థులతో కలిసి తనవంతుగా పాఠశాల అభివృద్ధికి 20 వేల రూపాయలు విరాళం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపాఠశాలలో బండపరుపు కోరకు ఈ సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో కూడా కొందరు పాఠశాలకు విరాళం అందించారని ఈ మొత్తం విరాళంతో పాఠశాలలో ప్రార్థన ఆవరణంలో బండ పరుపు వేయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా సహాయం చేయదలుచుకుంటే పాఠశాలకు వచ్చి తమ వంతుగా విరాళాలు అందజేయాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మా డబ్బులు మాకు ఇప్పించండి మహాప్రభో..!




ఆంధ్ర ప్రగతి చాగలమర్రి మార్చి 03:
చాగలమర్రి గ్రామంలో న్యూ బిల్డింగ్స్ నందు స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న జనని మ్యాక్స్ లిమిటెడ్ అనే సంస్థ 2021 లో చాగలమర్రిలో స్థాపించడం జరిగింది. ఇందులో చిన్న చిన్న వ్యాపారస్తులు, బట్టల షాపు వారు, కిరాణా కొట్టు వారు రోజువారీగా వారికితోచిన కాడికి తగినంత జమ చేసుకుంటూ ఉండేవారు. వ్యాపార నిమిత్తం తమకు అవసరమైనప్పుడు లోన్ మాదిరిగా గాని, లేదా వడ్డీ రూపంలో గానీ తాము జమ చేసిన మొత్తాన్ని తమ వ్యాపార నిమిత్తం వినియోగించుకోవచ్చని ఎంతోమంది చాగలమర్రి గ్రామస్తులు మరియు చుట్టుపక్కల పల్లెలలో నివసించేవారు చాలామంది జననీ మ్యాక్స్ నందు డబ్బులు జమ చేయడం జరిగింది. ఆరు నెలల నుంచి తాము జమ చేసిన డబ్బులు వ్యాపారానికి, తమ అవసరానికై తిరిగి ఇవ్వండని

వడ్డీ లేకున్నా కనీసం తాము జమ చేసిన అసలు నగదైనా తమకు ఇప్పించండి అంటూ ఐదు, ఆరు నెలల నుంచి రోజువారీగా ఆఫీసు చుట్టూ తిరుగుతూ ఉన్నా కూడా ఈరోజు ఇస్తా%శీ%,రేపు ఇస్తామంటూ ఆఫీస్ సిబ్బంది తమకు విసుగు కలిగించేలా చేస్తున్నారని, జననీ మ్యాక్స్ లిమిటెడ్ సీఈవో వెంకటరమణ కి ఫోన్లు చేస్తున్న కూడా ఆయన లిఫ్ట్ చేయడం లేదని, వాట్సాప్ లో మెసేజ్లు పంపుతున్న కూడా ఆయన స్పందించడం లేదని ఖాతాదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇందులో డబ్బులు జమ చేసే ఖాతాదారులు ఒక్కొక్కరికి పదివేల రూపాయల నుంచి లక్ష రూపాయలు వరకు డబ్బులు ఇవ్వాలని జనని వారిని ఎంత వేడుకుంటున్నా తాము జమ చేసిన డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని ఐదు ఆరు నెలల నుంచి తిరుగుతూ తమకు విసుగు పుడుతుందని చదువుకుంటున్న ఆడపిల్లలకు భవిష్యత్తు కోసం ఇందులో డబ్బులు జమ చేయగా

ఇప్పుడు తమకు జమ చేసిన డబ్బులు ఇవ్వకుండా విసుగు పుట్టిస్తున్నారని, ప్రభుత్వ అధికారులు స్పందించి తాము జననీ మ్యాక్స్ లిమిటెడ్ నందు జమ చేసినటువంటి డబ్బులు తిరిగి ఇప్పించాలని, అలాగే భవిష్యత్తులో ఎవరూ కూడా జననీ మ్యాక్స్ లిమిటెడ్ నందు డబ్బులు జమ చేసి తమలాగా మోసపోకూడదని ఖాతాదారులు తెలియజేయడం జరిగింది.

## బడ్జెట్ కేటాయింపులు అద్భుతం

### అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట: మంత్రి అనగాని

అమరావతి,ఫిబ్రవరి28ఆంధ్ర ప్రగతి:కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్ అద్భుతంగా ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎం చంద్రబాబు ప్రజల అకాంక్షలను బ్జడెట్‌లో పొందుపరిచారన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్లో కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారని చెప్పారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు బ్జడెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారని తెలిపారు. బీసీల సంక్షేమానికి సబ్ ఎ÷-లాన్ ద్వారా బ్జడెట్‌లో పెద్ద పీట వేశారని... అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని మంత్రి అనగాని వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ ఉందని మంత్రి సత్యకుమార్ అన్నారు. ఆరోగ్యశాఖకు బ్జడెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారని.. మొత్తం బ్జడెట్‌లో దాదాపు 6 శాతం ఆరోగ్యం, వైద్యవిద్యకు కేటాయించారని చెప్పారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేశారన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కుదేలు చేస్తే.. వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి ఊదుతూ బ్జడెట్‌లో కేటాయింపులు చేశారని చెప్పారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు నిధులు కేటాయించారని మంత్రి సత్యకుమార్ తెలిపారు.




## ఘనంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు.

ఆంధ్ర ప్రగతి బండ ఆత్మకూరు మార్చి 03:
బండి ఆత్మకూరు మండలం పెద్ద దేవలాపురం గ్రామం నందు ఘనంగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథులుగా కేసీ



కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఆయన కేక్ కట్ చేసి ఎమ్మెల్యే బడ్డా రాజశేఖర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అంతేకాక ఆయన మొక్కలు పంపిణీ చేసి సచివాలయం ఆవరణంలో అంతా కూడా మొక్కలు కూడా నాటారు ఈ కార్యక్రమంలో యం. విష్ణు వర్ధన్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి,కంచర్ల మనోహర్ చౌదరి,క్లస్టర్ ఇంచార్జ్ మల్లేశ్వరెడ్డి, చిన్న లింగారెడ్డి,యూనిట్ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు,క్రిష్ణ నాయక్ శివ ప్రసాద్, నానుగొండ కృష్ణారెడ్డి,డిష్ రామలింగం, సంతజూటూరు మహేశ్వరెడ్డి,లాయర్ కృష్ణారెడ్డి,బండి ఆత్మకూరు జాకీర్ ఖాన్, సోమయాజులపల్లి ఈశ్వర్ రెడ్డి,లింగపురం సద్దాం, షఫీ, సింగవరం బాష,పార్ణపల్లి మురళి,వెంగళరెడ్డి పేట లక్ష్మిరెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు

-జీవితంలో బ్రతకాలని ఆశ

-కానీ ఆర్థిక స్తోమత లేదు.

-నయం కానీ వైద్యం.





ఆంధ్ర ప్రగతి చాగలమర్రి మార్చి 03:
నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు మానవత్వం చాటుకొని అనాథ గా మారిన యువకుడిని నగళ్లపాడు లోని నిరాశ్రయుల వసతి గృహంలో చోటు కల్పించారు. వల్లంకొండు సాయి సుదర్శన్ మాట్లాడుతూ చాగలమర్రి మండలం కొత్తపల్లె గ్రామానికి చెందిన సంగటి సంజీవ రెడ్డి తన తల్లిని కోల్పోవడంతో అనాదగ మారి ఆరోగ్యం క్షీనించడంతో ఆర్థిక స్తోమత లేక ఆళ్ళగడ్డ బస్టాండ్ సమీపంలో కనిపిస్తే వల్లంకొండు సాయి దయార్ధ హృదయాలతో తనకు చోటు కలిపించాడు.ఎవరైన దాతలు ఆరోగ్యం పరంగా , ఆర్థికంగా సహాయం చేయాలి అనుకున్నవారు ఈ నంబర్ కు ఫోన్ పే చేయగలరని మనవి 9948340319.ప్రస్తుతానికి తనకు అవసరమయ్యే సామగ్రి కూడా ఎవరైన స్పందించి దాత రూపంగా సహాయం చేయాలని ఆయన కోరారు.

# ఇది కడుపు మండిన కాకి కథ..!

## నాని 'ప్యారడైజ్' గ్లింప్స్ విడుదల




పక్కింటి కుర్రాడిలా కనిపిస్తూ, సాఫ్ట్ లవ్ స్టోరీలతో అందరినీ అలరించిన కథానాయకుడు నాని గత కొంత కాలం నుంచి మాస్ సినిమాల బాట పట్టాడు. ఈ కోవలోనే శ్యామ్ సింగరాయ్, దసరా, సరిపోదా శనివారం వంటి మాస్ కథాంశాలతో సినిమాలు చేసిన నాని మరోసారి రా అండ్ రస్టిక్ ఊర మాస్ కథాంశంతో 'ప్యారడైజ్' పేరుతో ఓ సినిమా చేస్తున్నాడు. ఆయనతో 'దసరా' చిత్రాన్ని తెరకెక్కించిన శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకుడు. ఈ చిత్రానికి సంబంధించిన 'రా స్టేట్‌మెంట్ గ్లింప్స్'ను సోమవారం విడుదల చేశారు. మదర్స్ రా స్టేట్‌మెంట్స్, సన్ రెవల్యూషన్ పేరుతో విడుదలైన ఈ గ్లింప్స్‌ను గమనిస్తే ఓ పవర్‌ఫుల్ వాయిస్‌తో కథాంశాన్ని వివరిస్తూ చెబుతున్న గొంతు మనకు వినిపిస్తుంది. "చరిత్రలో అందరూ చిలుకలు, పావురాల గురించి రాశారు కానీ అదే జాతిలో పుట్టిన కాకుల గురించి రాయలేదు. ఇది కడుపు మండిన కాకుల కథ. జమానా.. జమానాల కెల్లి నడిచే శవాల కథ... అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పోసి పెంచిన ఓ జాతి కథ. ఓ థగడ్ వచ్చి మొత్తం జాతిలో ఓ జోష్ తెచ్చిండు... కాకులు తల్వార్‌లు పట్టినయ్.. ఇది ఆ కాకులను ఒక్కటి చేసిన ఓ లం... కొడుకు కథ. నా కొడుకు నాయకుడైన కథ.. నీయమ్మ" అంటూ చెబుతున్న వాయిస్ ఎండ్ అవుతుంది. ఈ చిత్రంలో నాని గెటప్, ఆయన పాత్ర కూడా ఎంతో వైవిధ్యంగా కనిపిస్తుంది. ఈ గ్లింప్స్ చూస్తున్నంత సేపు దర్శకుడు అందరినీ 'ప్యారడైజ్' సినిమాటిక్ ప్రపంచంలోకి తీసుకెళ్లినట్లుగా అనిపిస్తుంది. గ్లింప్స్‌ను చూస్తుంటే ఈ రా అండ్ రస్టిక్ సినిమాలో రక్తపాతం, హింస, సంభాషణల విషయంలో డోస్‌ను దర్శకుడు కాస్త పెంచినట్లు తెలుస్తోంది. సినిమా బడ్జెట్ కూడా నాని కెరీర్‌లో అత్యధిక వ్యయంతో నిర్మిస్తోన్న చిత్రమిదే అని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. 2026 మార్చి 26న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

# 'ఛావా' తెలుగు ట్రైలర్..

## గూస్‌బంప్స్ పక్కా!




బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్, రష్మిక జంటగా లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఛావా'. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా తెరకెక్కిన సంగతి తెలిసిందే. మడాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మించిన ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తొలిరోజే హిట్ టాక్ సొంతం చేసుకున్న 'ఛావా' బాక్సాఫీస్ వద్ద కాసులవర్షం కురిపిస్తోంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకెళుతున్న ఛావాను ఇప్పుడు ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ తెలుగులో విడుదల చేస్తోంది. ఈ నెల 7న తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో భాగంగా తాజాగా మూవీ ట్రైలర్‌ను నిర్మాణ సంస్థ విడుదల చేసింది. ధైర్యం, కీర్తిల గొప్ప మేళాయింపుతో ఆవిష్కృతమైన అద్భుత దృశ్యకావ్యం ఇప్పుడు తెలుగులో వస్తోందంటూ ట్రైలర్‌ను విడుదల చేసింది. గూస్‌బంప్స్ తెప్పించే దృశ్యాలతో ట్రైలర్ ఆకట్టుకుంటోంది.

# వీరే ఆస్కార్ 2025 విజేతలు

## లాస్ ఏంజిల్స్ లో అట్టహాసంగా అస్కార్ అవార్డుల ప్రదానోత్సవం

సినీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన, అత్యున్నతమైన ఆస్కార్ అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతి నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషియన్ ఆశిస్తుంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగింది. 97వ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవ వేడుకకు సినీ తారలతో పాటు టెక్నీషియన్లు హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్ తో ముగియనుంది.

'ఎ రియల్ పెయిన్' చిత్రంలో నటనకు గానూ కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా... 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జో సల్దానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గత ఏడాది బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్ 2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మనదేశం నుంచి నామినేషన్ సొంతం చేసుకున్న అనూజ మూవీకి నిరాశ ఎదురైంది. ఆ విభాగంలో ఐయామ్ నాట్ ఏ రోబో




ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యతగా నటి అమేలియా డిమోల్డెన్ బర్గ్ వ్యవహరించారు.

### ఆస్కార్ విజేతలు వీరే..

ఉత్తమ సహాయ నటుడు – కీరన్ కైల్ కల్కిన్ (ది రియల్ పెయిన్)
ఉత్తమ సహా నటి – జో సల్దానా (ఎమిలియా పెరెజ్)
ఉత్తమ స్క్రీన్‌ప్లే – అనోరా (సీన్ బేకర్)
ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే – కాన్‌క్లేవ్ (పీటర్ స్ట్రాగన్)
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్ – విక్ డ్ (పాల్ తేజ్‌వెల్)
ఉత్తమ మేకప్, హెయిల్‌స్టైల్ – ది సబ్‌స్టాన్స్
ఉత్తమ ఎడిటింగ్ – అనోరా (సీన్ బేకర్)
ఉత్తమ సినిమాటోగ్రఫీ – ది బ్రూటలిస్ట్ (లాల్ క్రాలే)
ఉత్తమ సౌండ్ – డ్యూన్: పార్ట్2
ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ – డ్యూన్:పార్ట్2
ఉత్తమ ఒరిజినల్ సాంగ్ – ఎల్ మాల్ (ఎమిలియా పెరెజ్)
ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ – ఐయామ్ స్టిల్ హియర్ (వాల్టర్ సాల్లెస్)
ఉత్తమ ఒరిజినల్ స్కోర్ – ది బ్రూటలిస్ట్ (డానియల్ బ్లమ్‌బెర్గ్)
ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ – విక్ డ్
ఉత్తమ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ – ఐయామ్ నాట్ ఏ రోబో
ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్– ది ఓన్లీ గర్ల్ ఇన్ ది ఆర్కెస్ట్రా
ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ – నో అదర్ ల్యాండ్
ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ – ఫ్లో
ఉత్తమ యానిమేటెడ్ షార్ట్‌ఫిల్మ్ – ఇన్ ది షాడో ఆఫ్ ది సైప్రెస్

# దర్శకుడు వీవీ వినాయక్ ఆరోగ్యంపై పుకార్లు...

## తీవ్రంగా ఖండించిన ఆయన టీమ్!



టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు వీవీ వినాయక్ ఆరోగ్యంపై ఈ రోజు ఉదయం తప్పుడు వార్తలు పుట్టుకొచ్చాయి. ఆయన అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారనేది ఆ వార్తల సారాంశం. పలు మాధ్యమాల్లో ఈ వార్తలు ప్రచారం కావడం గమనార్హం. దీంతో ఈ వార్తలపై ఆయన టీమ్ తాజాగా స్పందించింది. ఒక నోట్‌ను కూడా టీమ్ విడుదల చేసింది.

ప్రముఖ దర్శకుడు వీవీ వినాయక్ ఆరోగ్యంపై కొన్ని మాధ్యమాల్లో వస్తున్న వార్తలు అవాస్తవమని టీమ్ పేర్కొంది. ఆయన సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపింది. ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేయకుండా వాస్తవాలు తెలుసుకొని ప్రచురించాలని విజ్ఞప్తి చేసింది. ఇకపై ఇలాంటి తప్పుడు వార్తలను ప్రచారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన టీమ్ హెచ్చరించింది.




# మెఘా ఆకాష్.. అసలైన సన్‌షైన్ గర్ల్

మెఘా ఆకాష్ గ్లామర్‌కు ఎప్పుడూ ఓ ప్రత్యేకమైన స్టైల్ ఉంటుంది. క్యూట్ లుక్స్, మధురమైన నవ్వుతో అభిమానుల హృదయాలను దోచుకునే ఈ ముద్దుగుమ్మ తాజాగా తన కొత్త ఫోటోషూట్‌తో మరోసారి ఫ్యాన్స్‌ను మంత్రముగ్ధులను చేసింది. 'సన్ షైన్ గర్ల్' అంటూ క్యాప్షన్ పెట్టిన మెఘా ఆకాష్, బీచ్ వైబ్స్‌లో దిగిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలలో మెఘా ఆకాష్ వైట్ అండ్ గ్రీన్ కలర్ మిక్స్ అయిన ఆఫ్ షోల్డర్ టాప్ ధరించి, స్టైలిష్ యాక్సెసరీస్‌తో అదిరిపోయేలా మెరిసిపోయింది. సన్‌గ్లేర్స్ లేకుండా నేచురల్ లైట్‌లో తన మెరుపును చూపిస్తూ, ఆమె పింక్ ఇయర్‌రింగ్స్ తో మరింత స్టైలిష్‌గా కనిపించింది. స్వచ్ఛమైన ముద్దు నవ్వుతో మెఘా పోజులిచ్చిన తీరు అభిమానులను అమితంగా ఆకట్టుకుంటోంది. ఇటీవలే తన వ్యక్తిగత జీవితంలో ఓ కొత్త దశకు వెళ్లిన మెఘా ఆకాష్, పెళ్లి అనంతరం శ్రీలంక ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తోంది. అక్కడ లొకేషన్స్, బీచ్ వైబ్స్‌ను తన ఫోటోషూట్‌లో మిళితం చేసి అందరికీ ఓ ఫ్రెష్ ఫీలింగ్ తెచ్చింది. మెరిసే చర్మం, నేచురల్ లుక్‌తో మెఘా ఆకాష్ అసలైన 'సన్‌షైన్ గర్ల్' అని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే, మెఘా ఆకాష్ తెలుగు ప్రేక్షకులకు 'లై', 'చల్ మోహన్ రంగ' సినిమాలతో బాగా దగ్గరైంది.

తమిళ, హిందీ, మలయాళం సినిమాల్లోనూ నటిస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం ఆమె కొత్త ప్రాజెక్ట్స్ పై ఫోకస్ పెట్టింది. త్వరలోనే ఆమె నుంచి మరిన్ని అప్‌డేట్స్ రావొచ్చని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే, మెఘా ఆకాష్ షేర్ చేసిన తాజా ఫోటోలు చూసిన అభిమానులు ఆమె అందానికి మరో లెవెల్‌లో మైమరచిపోతున్నారు. ఈ ఫోటోషూట్‌లో ఆమె స్టైల్, గ్లామర్, క్యూట్ ఎక్స్‌ప్రెషన్లన్నీ కలిపి మరింత ఆకర్షణీయంగా మారాయి.

# భర్తతో లావణ్య క్యూట్ పోజ్

సొట్టబుగ్గల సుందరి లావణ్య త్రిపాఠి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందాల రాక్షసి మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన లావణ్య, మొదటి సినిమాతోనే నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. దీంతో తర్వాత అమ్మడికి వరుస పెట్టి అవకాశాలొచ్చాయి. అంతరిక్షం సినిమా టైమ్ లోనే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తో లావణ్య ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటూ రహస్యంగా ప్రేమించుకున్న లావణ్య- వరుణ్ గతేడాదిలో పెళ్లి ద్వారా ఒక్కటయ్యారు. ఇప్పుడు లావణ్య మెగా కోడలైపోయింది. పెళ్లి తర్వాత తన భర్త వరుణ్ తో కలిసి విదేశాలకు వెళ్తూ ఫుల్ ఎంజాయ్ చేస్తున్న లావణ్య, మొన్నా మధ్య మిస్ పర్ఫెక్ట్ సిరీస్ తో ప్రేక్షకుల్ని అలరించింది. రీసెంట్ గా సతీ లీలావతి మూవీని మొదలుపెట్టిన లావణ్య ఆ సినిమాను సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. కెరీర్ స్టార్టింగ్ నుంచి గ్లామర్ పాత్రలు చేయని లావణ్య, ఇప్పుడు పెళ్లయ్యాక కూడా అలాంటి పాత్రలనే సెలెక్ట్ చేసుకుంటూ ముందుకెళ్తుంది. మలయాళ హీరో దేవ్ మోహన్ ఈ సినిమాలో లావణ్యకు జోడీగా కనిపించనున్నాడు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇదిలా ఉంటే రీసెంట్ గా లావణ్య తన ఇన్‌స్టాలో ఓ ఫోటోను షేర్ చేసింది. ఆ ఫోటోలో లావణ్య తన భర్త వరుణ్ తేజ్ తో కలిసి మెరిసింది. లావణ్య గోల్డ్ కలర్ డ్రెస్ లో మెరవగా, వరుణ్ వైట్ ప్యాంట్, బ్లూ షర్ట్ లో కనిపించాడు. ఈ ఫోటోలో లావణ్య వరుణ్ కౌగిలిలో ఒదిగిపోగా, ఫోటోలను చూసి మెగా ఫ్యాన్స్ మీ కపుల్ చాలా క్యూట్ గా ఉందంటూ కామెంట్స్ చేస్తూ లైక్స్ చేస్తున్నారు. లావణ్య షేర్ చేసిన ఈ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుంది.

